క్లుప్తంగా

కొనసాగుతున్న రిలే దీక్షలు



బోధన్: పట్టణంలోని ఎన్డీఎస్ఎల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు ఆదివారం 16వ రోజు కొనసాగాయి. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ప్రభుత్వం కనికరించి తమకు బకాయి వేతనాలు చెల్లించి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. పలువురు కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరించాలి



వేల్పూర్: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, పథకాలను ప్రజలకు వివరించాలని మండల బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్ చేపట్టారన్నారు. నాయకులు రేగుల్లరాములు, సామ మహిపాల్, మిట్టపల్లి మహిపాల్, పిట్లసత్యం పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు



నవీపేట: మండలంలోని అబ్బాపూర్(బి) తండాలో ఆదివారం గిరిజనులు తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజన యువతులు తొమ్మిదిరోజులుగా పూజించిన గోధుమ మొలకలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు. సర్పంచ్ జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి బీఆర్ఎస్ ప్రచారం



నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ.. వచ్చే ఎన్నికలలో ఆర్మూర్ ఎమ్మెల్యేగా జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, ఉమ్మెడ ఉషన్న, మంతెన శ్రీను, హరిబాబు, చిన్నగంగారాం తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ల రికవరీ

రుద్రూర్: పలువురు బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. కోటగిరి, పోతంగల్ మండలాలకు చెందిన ఐదుగురు బాధితులు ఫోన్లు పోగొట్టుకోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వారి ఫోన్లను గుర్తించి, బాధితులకు అందజేశారు. ఎస్సై సందీప్, ఏఎస్సై బాల్‌సింగ్, కానిస్టేబుల్ లు సంతోష్, ప్రశాంత్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

జక్రాన్‌పల్లి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని తొర్లికొండ, కొలిప్యాక్ గ్రామాల్లో ఆదివారం ఆయన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కిరావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రూ.5లక్షలు,ఆసరా పింఛన్ రూ.4వేలు, గ్యాస్ సిలిండర్ రూ.500లకే అందజేస్తామన్నారు. పార్టీ నాయకులు పోలాసాని శ్రీనివాస్, తొర్లికొండ నర్సారెడ్డి, బాలయ్య, అబ్బగోని రవిగౌడ్, సైరి నరేష్, బోండ్ల శ్రీధర్, తంబాకుల గంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్‌బి అతిథిగృహంలో ఆదివారం ముదిరాజ్ ప్లీనరీకి సంబంధించి పోస్టర్‌లను సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మెతుకు శివకుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఈ నెల 25న హైదరాబాద్‌లో ముదిరాజ్ ప్లీనరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో సంఘ సభ్యులు తరలిరావాలని పేర్కొన్నారు. కార్యదర్శి రాజేంద్రప్రసాద్, మొగిలి, సతీస్, శ్రీనివాస్, అబ్బులు, రమేష్, రంజిత్, చతుర్వేద, గోపి, తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్లు ఇలా.. నీటి ప్రవాహం వెళ్లేదెలా?

- కల్వర్టులకు అడ్డుగా భగీరథ పైపులు
- వర్షాలు కురిసినపుడు వరద ప్రవాహానికి అడ్డంకిగా మారిన వైనం



నీరు వేగంగా ప్రవహించక నీట మునిగిన పంటలు..



రెంజర్లలో వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న పైపు లైన్

బాల్కొండ: మండలంలోని పలుచోట్ల కల్వర్టుల వద్ద ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైప్‌లైన్లు వరద ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయి. దీంతో నీటి ప్రవాహం వేగంగా వెళ్లలేక పంటలు మునిగిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పెద్ద వాగు రోడ్డుకిరువైపులా మిషన్ భగీరథ పైపు లైన్ వేశారు. కాని రోడ్డు పై ఉన్న కల్వర్టులకు ఎగువ, దిగువన ప్రవాహాలకు పైప్‌లైన్లు అడ్డుగా మారడంతో రోడ్డు పక్కన పంటలు నీట మునుగుతున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ఆధారంగా బాల్కొండ మండలం జలాల్‌పూర్ శివారులో మిషన్ భగీరథ ఇంటెక్ వెల్ నిర్మించారు. అక్కడి నుంచి పైపు లైన్‌ల ద్వారా మిషన్ భగీరథ పథకం నీటిని సరఫరా చేస్తున్నారు. అందుకు పెద్ద వాగు రోడ్డు గుండ ఒకటి నియోజకవర్గ గ్రామాలకు నీటి సరఫరా చేయుటకు, మరొకటి జగిత్యాల్ జిల్లాకు నీటి సరఫరా చేయుటకు పైపులైన్‌లు వేశారు. పెద్ద వాగు రోడ్డు పై కొత్తపల్లి, నాగంపేట్, రెంజర్ల శివారులలో అక్కడక్కడ ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీరు రోడ్డు దిగువకు పోయేలా కల్వర్టులు నిర్మించారు. ఆ కల్వర్టుల వద్ద పైపులకు మిషన్ భగీరథ పైపు లైన్ అడ్డుగా మారింది. దీంతో భారీ వర్షాలు కురిసినప్పుడు నీరు ప్రవహించక పోవడంతో వెనుకన ఉన్న పంట భూములు నీట మునుగుతున్నాయి.

ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి..

కల్వర్టులకు రెండు వైపుల పైపులు ఉండటంతో ఎగువనుంచి వచ్చే ప్రవహనికి అడ్డు, దిగువన నీరు వెళ్లకుండ అడ్డు పడుతున్నాయి. దీంతో దిగువ ప్రాంతంలో పంట భూములకు నీరు పోటెత్తుతుంది. దీంతో పంటలు కొట్టుకు పోతున్నాయి. ఎగువన నీరు భారీగా నిలిచి నీట మునుగుతున్నాయి.

ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి వస్తుండటంతో అన్నదాతలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. కనీసం కల్వర్టుల వద్దనీటి ప్రవహం ఆగకుండ చర్యలు తీసుకోవడం లేదు. అలాగే ముప్కాల్ మండలం నల్లూర్, నాగంపేట్, రెంజర్ల, వద్ద ఉప కాలువలు పెద్ద వాగు రోడ్డు క్రాస్ చేసుకుంటువెళతాయి. కానీ ఆ కాలువలకు అడ్డుగా మిషన్ భగీరథ పైపు లైన్ ఉంది. దీంతోఆ నీటి ప్రవాహానికి కూడ పైపులైన్ అడ్డు పడుతుంది. అధికారులు స్పందించి కల్వర్టుల వద్ద నీటి ప్రవాహానికి పైపులైన్లు అడ్డుగా లేకుండ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఏటా మునుగుతున్నాయి..



నీళ్లపోయే వంతెన దగ్గర మిషన్ భగీరథ పైపు లైన్ అడ్డంగా ఉండటంతో నీళ్ల ఎక్కువగా వెళ్లడంలేదు. దీంతో నీళ్ల కమ్మి పంటలను ముంచుతున్నాయి. ఏటా పొలం నీటముగనుతుంది. పైపు లైన్ అడ్డంగా లేకుండ ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి.

– తోకల వెంకటేశ్, రైతు, బాల్కొండ

రాష్ట్రంలో కుటుంబ పాలనను సాగనంపాలి



బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న శశికళ

బాల్కొండ: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలనను సాగనంపాలని కర్టాటక రాష్ట్రం నిప్పని నియోజకవర్గ ఎమ్మెల్యే జోల్లే శశికళ పేర్కొన్నారు. బీజేపీ ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్‌లో భాగంగా ఆదివారం ఆమె ముప్కాల్ మండల కేంద్రంలో ఆదివారం పర్యటించారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులతో సమావేశమై పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతానికి చేయాల్సిన కార్యక్రమాలను గురించి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పనులను పరిశీలించారు. మర్రిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతర శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వరద కాలువ వద్ద నిర్మించిన పునరుజ్జీవన ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ తన కుటుంబం బాగు కోసమే పాలన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటిమల్లికార్జున్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మోహన్, ముప్కాల్ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కుటుంబ పార్టీ కాదు.. కార్యకర్తల పార్టీ



బోధన్‌లో మాట్లాడుతున్న సమాధాన్ మహాదేవ్

బోధన్: బీజేపీ కార్యకర్తల పార్టీ అని, ఇతర రాజకీయ పార్టీల తరహా కుటుంబ పార్టీ కాదని మహారాష్ట్ర ప్రాంతం పండరీపూర్ బీజేపీ ఎమ్మెల్యే సమాధాన్ మహాదేవ్ ఔతాడే అన్నారు. బీజేపీ అధిష్టానం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో ఆయన నియోజకవర్గ స్థాయి బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడారు. తాను పార్టీ సామాన్య కార్యకర్త నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగానని, పార్టీ పటిష్టత, దేశం కోసం పని చేసే కార్యకర్తలకు గుర్తింపు, ఉన్నత స్థాయి పదవులు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మరో వారంరోజులపాటు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్‌రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, నర్సింహారెడ్డి, సుధాకర్ చారి, చెన్న కరణ్‌రెడ్డి, నాయకులు బాల్‌రాజ్, మనోహర్, సరిన్, ఇంద్రకరణ్, గోపికృష్ణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు



బోధన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బోధన్: ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్, ఆయన సతీమణి అయేషా ఫాతిమాపై కాంగ్రెస్ మండల నాయకులు అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీంద్రయాదవ్, మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బెంజర గంగారాం పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలు నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. సాలూరలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి హయాంలో చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండీ షకీల్, బుద్దె రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే షకీల్

బోధన్/రెంజల్: రెంజల్ మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన బాగేపల్లి గ్రామ ఉపసర్పంచ్ సుదర్శన్ గౌడ్, బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పత్రి సురేష్, ఆయన అనుచరులు, కూనేపల్లి, సాటాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ గ్రామ నాయకులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. బోధన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే షకీల్ వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణకేంద్రంలో ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.కండువా కప్పి వారిని ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం



రుద్రూర్: స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 23న స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంఖుస్థాపనలు చేయడానికి వస్తున్నారన్నారు. జెడ్పీటీసీ నరోజి గంగారాం, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, తోట సంగయ్య, నాగేందర్, రాము, గంగాధర్, సుభాని, రమేష్, కిశోర్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కాలనీలో హరితహారం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో ఆదివారం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ ఫ్లోర్‌లీడర్ జీవీ నర్సింహారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. కాలనీ అధ్యక్షుడు గోసికొండ అశోక్, ఉపాధ్యక్షుడు కొక్కెర భూమన్న, సత్యనారాయణ గౌడ్, సంతోష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

అరుణాచలానికి బస్ సౌకర్యం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌తో పాటు పరిసర ప్రాంత ప్రజలు, భక్తుల కోసం అరుణాచలం వెళ్లేందుకు ప్రత్యేక బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న మధ్యాన్నం 1గంటలకు నిజామాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుందన్నారు. కాణిపాకం, వేలూర్ గోల్డెన్ టెంపుల్, అరుణాచలం చేరుకొని గిరి ప్రదక్షిణ, జోగులాంబ ఆలయాలను సందర్శించి తిరిగి ఈనెల 31న నిజామాబాద్ చేరుకుటుందన్నారు. బస్ టికెట్ ధర పెద్దలకు రూ.4200, పిల్లలకు రూ.3400 ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజర్వేషన్ సౌకర్యం ఆర్మూర్ డిపోలో కలదన్నారు.

'మైనారిటీ హాల్' నిర్మాణానికి భూమిపూజ



ఆర్మూర్‌టౌన్: మండలంలోని చేపూర్ గ్రామంలో ఆదివారం మైనారిటీ కమిటీ హాల్ నిర్మాణానికి సర్పంచ్ టీసీ సాయన్న భూమిపూజ చేశారు. టెలికాం డైరెక్టర్, చేపూర్ మర్కజ్ కమిటి అధ్యక్షుడు షహేడ్, ఆర్మూర్ మర్కజ్ అధ్యక్షుడు మొయినుద్దీన్, అమీర్, అంజుమ్, కలీం, ఫహద్, అదిల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహిస్తామని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బాల్కొండ: మెండోరా మండల పరిధిలోని పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ తలారి గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు నవీన్, కమాలకర్, సాగర్, సతీష్, ప్రమోద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం సర్వరోగ నివారిణి

ఆర్మూర్‌టౌన్: ధ్యానం అనేది సర్వరోగ నివారిణి అని పిరమిడ్ మెడిటేషన్ ఛానల్ డైరెక్టర్‌లు సేతు బాలకృష్ణ, ఆనంద్ అన్నారు. పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఆదివారం ధ్యాన ఆత్మజ్ఞాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు శాఖహారం తినాలని, ప్రతిరోజు ధ్యానం చేయాలన్నారు. కమిటీ సభ్యులు సాయికృష్ణారెడ్డి, తిరుమల గంగారాం, నల్ల గంగారెడ్డి, శేఖర్‌రెడ్డి, అమృతరావు, సాయిబాబా, రాజారాం, నారాయణ పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

మోర్తాడ్: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని పార్టీ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. మోర్తాడ్ మండలం వడ్యాట్‌లో ఆదివారం ఆయన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సత్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు, నాయకులు సల్మాన్, అశోక్, రవి, నవీన్, ఎర్రన్న, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి





ఆర్మూర్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు.. రుద్రూర్‌లో..



కోటగిరిలో..

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/కోటగిరి/కమ్మర్‌పల్లి/వేల్పూర్: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దేశానికీ చేసిన సేవలను, తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్, జిల్లా అధికార ప్రతినిధి కోలా వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్, మాహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీరడిభాగ్య, దామోదర్‌గౌడ్, సాయిబాబా గౌడ్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు ఉన్నారు.



పోతంగల్ మండల కేంద్రంలో..



కమ్మర్‌పల్లిలో..



వేల్పూర్‌లో..

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి



ఆర్మూర్‌టౌన్: పద్మశాలీ కులస్తులు రాజకీయకంగా ఎదగాలని పద్మశాలి సంక్షేమ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌దాస్, కొక్కుల రమాకాంత్‌లు అన్నారు. ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో ఆదివారం వారు మాట్లాడారు. సెప్టెంబర్ 3న అఖిల భారత, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న పద్మశాలి రాజకీయ శంకరావం పోస్టర్‌లను ఆవిష్కరించారు. పద్మశాలి సభ్యులు ఏడెల్లి శ్రీనివాస్, బండి అనంత్ రావు, నందల లింబాద్రి, కొక్కుల మనోహర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ ప్లీనరీని విజయవంతం చేయాలి

రెంజల్(బోధన్): ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించే ముదిరాజ్ ప్లీనరి మహాసభను విజయవంతం చేయాలని మండల ముదిరాజ్ ప్రతినిధులు మమ్మాయి నాగరాజు, రెంజల్ సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్, అంజయ్యలు కోరారు. మండల కేంద్రంలో ఆదివారం వారు మాట్లాడారు. ముదిరాజ్‌ల డిమాండ్లను పరిష్కరించుకునేందుకు కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.

బీజేపీలో పలువురి చేరిక



బీజేపీలో చేరిన యువకులతో మల్లికార్జున్‌రెడ్డి

బాల్కొండ/మోర్తాడ్: మోర్తాడ్ మండలం దొన్‌పాల్, రామన్నపేట్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు యువకులు ఆదివారం బీజేపీలో చేరారు. బాల్కొండలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

- భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం



సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న విద్యానగర్ కాలనీవాసులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని విద్యానగర్ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా స్వామివారి వ్రతం నిర్వహించినట్లు కమిటి సభ్యులు తెలిపారు. కాలనీవాసులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. విద్యానగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –
- బ్లూ బీటల్-10.10 7.20
- పిజ్జా-3 ది మమ్మీ (తెలుగు) -1.00
- భోళా శంకర్ -4.00
- గదర్-2 (హిందీ) -10.10

స్క్రీన్-2 –
- జైలర్ (తెలుగు) -11.45, 3.10, 10.00

స్క్రీన్-3 –
- డీడీ రిటర్న్స్ (తెలుగు) -11.50
- గదర్-2 (హిందీ) -2.35
- జిలేబి (తెలుగు) - 6.10
- యోగి (తెలుగు) - 9.10

స్క్రీన్-4 –
- గాంధీ (తెలుగు) - 10.00
- రఘువరన్ బీటెక్ - 1.20
- ప్రేమ్ కుమార్ (తెలుగు) -4.10
- మిస్టర్ (తెలుగు) - 7.20
- డీడీ రిటర్న్స్ (తెలుగు) -10.20

రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరాలి



ఆర్మూర్‌టౌన్: రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి, పార్టీ జెండా ఎగరాలని మహారాష్ట్రలోని వనీ నియోజకవర్గ ఎమ్మెల్యే సంజీవరెడ్డి బాపురావు అన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన వాల్ పెయింట్ అభియాన్‌లో భాగంగా ఆర్మూర్‌లో ఆదివారం ఆయన పర్యటించారు. 53వ బూత్‌లో బీజేపీ వాల్ పెయింటింగ్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబపాలన కొనసాగుతుందన్నారు. ప్రధాని మోదీ దేశ అభివృద్ధి కోసం కృషిచేస్తున్నారన్నారు. నాయకులు ఉదయ్, ఆకుల సంగీత శ్రీనివాస్, నర్సింహారెడ్డి, జెస్సు అనిల్, పాలెపు రాజు, విజయభారతి, మందుల బాలు, సాయికుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం.మధుసూధన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899